# Department of Commerce



# A ONE DAY WORKSHOP

on

# RESEARCH METHODOLOGY

Date : 27-04-2022 Wednesday Time : 10 am onwards

Organised by

**DEPARTMENT OF COMMERCE**

**SRR GOVT. ARTS & SCIENCE COLLEGE (A), KARIMNAGAR**

**(Re-accredited with A Grade by NAAC & ISO 9001:2015 Certified)**




ODOLOGY
: 10 am onwards
MMERCE
E (A), KARIMNAGAR
9001:2015 Certified)


A ONE DAY WORKSHOP
on
RESEARC METHODOLOGY
Date : 27-04-202 sday Time : 10 am onwards
nised by
COMMERCE
LLEGE (A), KARIMNAGA


A ONE DAY WORKSHOP
on
RESEARCH METHODOLOGY
Date : 27-04-2022 Wednesday Time : 10 am onwards
Organised by
DEPARTMENT OF COMMERCE
SRR GOVT. ARTS & SCIENCE COLLEGE (A), KARIMNAGAR
(Re-accredited with A Grade by NAAC & ISO 9001:2015 Certified)
SRR GOVT. ARTS& SCIENCE COLLE


A ONE DAY WORKSHOP
on
RESEARC METHODOLOGY
Date : 27-04- nesday Time : 10 am onwards
rganised by
T OF COMMERCE
SRR G CE COLLEGE (A), KARIMNA
by NAAC & ISO 9001:2015 Certifi

ఈనాడు
కరీంనగర్
గురువారం ఏప్రిల్ 28, 2022



# పరిశోధనపై ఆసక్తితో సత్ఫలితాలు

**శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** కామర్స్ విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి పెంచుకుని వ్యాపార, పారిశ్రామిక రంగం, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని శాతవాహన విశ్వవిద్యాలయం కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ డి.హరికాంత్ అన్నారు. బుధవారం ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం నిర్వహించిన పరిశోధన పద్ధతులపై ఒక రోజు కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పరిశోధనలపై అవగాహన, ఆసక్తి ఉంటే అద్భుత ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక వికాసం అందరి బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ప్రయోగ పరిజ్ఞానం ఆర్జించాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ.. డిగ్రీ స్థాయిలో పరిశోధన పద్ధతులను ఒక సబ్జెక్టుగా నిర్దేశించడం వలన విద్యార్థులు ఆర్థిక, సామాజిక, మార్కెటింగ్, మానవ వనరులకు సంబంధించిన అంశాలపై లోతుగా అధ్యయనం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇందులో కామర్స్ విభాగాధిపతి డాక్టర్ భిక్షపతి, వక్తలు డాక్టర్ టి.లావణ్య, డాక్టర్ హర్‌జ్యోత్ కౌర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ హిమబిందు, కార్యశాల సమన్వయకర్తలు డాక్టర్ ఎం.మల్లారెడ్డి, ప్రసాద్, నారాయణ, చంద్రమౌళి, ఓదేలు కుమార్ పాల్గొన్నారు.



కార్యశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ హరికాంత్

TET Spl. BATCH
అడ్మిషన్లు జరుగుచున్నవి
ఆఫర్ ఫీ 2999/-
ENGLISH MEDIUM BATCH కూడా కలదు
శ్రీ వికాస్ అకాడమీ కరీంనగర్ 9640355601

GROUP-I PRELIMS
GROUP 2 & 3
ప్రత్యేక బ్యాచ్ ప్రారంభం
భారీ ఆఫర్ 3 Days
27/4, 28/4 & 29/4
Fee: 5999/- only
శ్రీ వికాస్ అకాడమీ కరీంనగర్ 9640355601

యని దవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమి లొపు అందించాలని సూచించారు.

# పరిశోధనలపై ఆసక్తి పెంచుకోండి

**శాతవాహన యూనివర్సిటీ(కరీంనగర్):** కామర్స్ విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి పెంచుకొని, వ్యాపార, పారిశ్రామిక రంగాలు, సమాజం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కార మార్గాలను చూపాలని శాతవాహన విశ్వవిద్యాలయం కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగ ప్రిన్సిపాల్, కామర్స్ విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డి.హరికాంత్ అన్నారు. ఎస్సారార్ కళాశాల కామర్స్ విభాగం బుధవారం నిర్వహించిన పరిశోధన పద్ధతులపై ఒక రోజు కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. పరిశోధన పద్ధతులను బీకాం విద్యార్థులు డిగ్రీ స్థాయిలోనే చదవడం సువర్ణావకాశమని పేర్కొన్నారు. ప్రాక్టికల్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో వస్తున్న మార్పులను నిశితంగా పరిశీలించాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ హిమబిందు, రిసోర్స్‌పర్సన్స్ లావణ్య, హర్జోత్‌కౌర్, భిక్షపతి, మల్లారెడ్డి, ప్రసాద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హరికాంత్

సాక్షి Thu, 28 April 2022
https://epaper.sakshi.com/c/67704609

# JIGNASA PROJECT FOR THE YEAR 2021-22







STUDENTS S
STATE LEVEL


S.R.R. GOVT. ARTS & SCIENCE COLLEGE
KARIMNAGAR
COLLEGE AT A GLANCE


realme Shot on realme 7 Pro
2021/11/18 13:03


KARIMALA GRANITES
Sy. No. 35/E & 36/A, Vill: KAMANPUR, Mdl: KOTHAPALLY, Dist: KARIMNAGAR
Financed by :
Karnataka Bank Ltd. Karimnagar.
realme Shot on realme 7 Pro
2021/11/20 11:46

# పరిశ్రమలపై పరిశోధన

- ఎంఎస్‌ఎంఈలపై ఎస్సారార్ విద్యార్థుల అధ్యయనం
- కోవిడ్ ప్రభావం విశ్లేషణ
- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కుదేలు
- చేయూత అవసరమని నివేదిక
- జిజ్ఞాస రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైన ప్రాజెక్టు


గ్రానైట్ పరిశ్రమలో పరిశోధన చేస్తున్న ఎస్సారార్ విద్యార్థులు

**శాతవాహనయూనివర్సిటీ(కరీంనగర్):** వారంతా కరీంనగర్‌లోని ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల కామర్స్ విద్యార్థులు.. ప్రతిఏటా కళాశాల విద్యాశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి 'జిజ్ఞాస' పేరుతో నిర్వహిస్తున్న పరిశోధన ప్రాజెక్టుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ(మైక్రో స్మాల్ మీడియం ఇండస్ట్రీ)లపై కోవిడ్ ప్రభావాన్ని ప్రాజెక్టు అంశంగా ఎంచుకున్నారు. ప్రణాళిక రూపొందించుకున్నారు. ప్రశ్నావళి తయారు చేసుకున్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఎస్సారార్ కళాశాల కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.మల్లారెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు శ్రీవిద్య, వి.కావ్య, ఆర్.భరత్, ఎం.శ్రీకర్, డి.వినయ్‌కుమార్‌లు జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను సందర్శించారు. యజమానులు, కార్మికులతో మాట్లాడారు. కరోనాకు ముందు, కరోనా సమయం, కరోనా తర్వాత పరిస్థితులను విశ్లేషించారు. కోవిడ్‌తో ఎంఎస్‌ఎంఈలు కుదేలైనట్లు నిర్ధారించారు. తుది నివేదిక తయారు చేశారు. ప్రభుత్వాలు చేయూతనివ్వాలని సూచించారు. తమ పరిశోధన ఫలితాల ఆధారంగా వీరి ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.

### చేయూత అవసరమని గుర్తించారు..

జిల్లాలోని పరిశ్రమలపై అధ్యయనం చేసిన విద్యార్థులు చేయూత అవసరమని గుర్తించారు. కోవిడ్ సమయంలో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొవడం వల్ల అందులో పనిచేసే కార్మికులు కూటికి అల్లాడాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో కార్మికులకు భరోసా అవసరమని తెలిపారు. ప్రతీ పరిశ్రమ ఉద్యమ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఉపాధి కోల్పోయిన కార్మికులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని, బ్యాంకులు, ఇతర సంస్థలు షరతులు లేని హామీ రహిత రుణాలు ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ప్యాకేజీపై ఎంఎస్‌ఎంఈలకు అవగాహన కల్పించి అర్హత గల వాటికి హామీ రహిత రుణాలు అందిస్తే మెరుగుపడుతుందన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి ఎంఎస్‌ఎంఈలకు రావాల్సిన బకాయిలు విడుదల చేయడంతోపాటు ఎంఎస్‌ఎంఈలు తయారు చేసే వస్తువులు 50 శాతం వరకు ప్రభుత్వం, అనుబంధ సంస్థలు కొనుగోలు చేసే విధంగా అమలు చేస్తే పరిశ్రమలు నిలదొక్కుకోగలుగుతాయని విద్యార్థులు తమ పరిశోధనలో గుర్తించారు.


ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులు

## రుణాలు అందించాలి



కరోనా సమయంలో ఎంఎస్‌ఎంఈలు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొన్నాయి. వినియోగదారుల నుంచి ఆర్డర్లు లేక అల్లాడిపోయాయి. పెరుగుతున్న ముడి పదార్థాల వ్యయం, చమురు ధరలు, రుణ లభ్యత తగ్గిపోవడంతో కష్టాల్లో నడుస్తున్నాయి. ప్రభుత్వాలు ఎంఎస్‌ఎంఈలకు రుణాలు మంజూరు చేయాలి.

– డాక్టర్ ఎం.మల్లారెడ్డి, ఎస్సారార్ కళాశాల కామర్స్ అధ్యాపకులు

## పరిశోధన గొప్ప అనుభూతి



ఎంఎస్‌ఎంఈలపై పరిశోధన చేసి కరోనా కష్టకాలంలో పరిశ్రమలు ఎదుర్కొన్న సమస్యలపై ప్రత్యక్షంగా చూశా. చిన్న పరిశ్రమలను కరోనా ఎంత దెబ్బ తీసిందో? అవి ఎదుర్కొన్న సవాళ్లను సందర్శించి చూశా. పరిశ్రమలపై పరిశోధన గొప్ప అనుభూతినిచ్చింది.

– కావ్య, విద్యార్థిని

## చాలా విషయాలు తెలిశాయి



జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టులో పాల్గొనడం వల్ల చాలా కొత్త విషయాలు తెలిశాయి. కరోనా కాలంలో జిల్లాలోని పలు పరిశ్రమలు సందర్శించి వాటి వ్యాపారం ఎలా సాగిందనే విషయాలపై పరిశోధన చేస్తూ సర్వే నిర్వహించాం. ప్రత్యక్షంగా వెళ్లడంతో పరిశోధనాత్మక మెలకువలు తెలిశాయి.

– ఆర్.భరత్

### విద్యార్థుల సర్వే వివరాలు:


**లాక్‌డౌన్ సమయంలో పరిశ్రమలు నడిచాయా?**





**కార్మికుల వేతనాల విషయంలో ఎలా ఉంది?**




**కరోనా సమయంలో పరిశ్రమలు ఎదుర్కొన్న సమస్యలు**




**ఉత్పత్తులు అమ్మకాల్లో పరిస్థితి ఎలా ఉంది**



చదువు

# ఎస్సారార్ విద్యార్థుల సర్వే



కరీంనగర్‌లోని ఎస్సారార్ ప్రభుత్వ కళాశాల కామర్స్ విద్యార్థులు అధ్యాపకులు డాక్టర్ ఎం.మల్లారెడ్డి పర్యవేక్షణలో 'కరీంనగర్ జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై కరోనా ప్రభావం' అంశంపై గురువారం జిల్లాలోని వివిధ పరిశ్రమల్లో సర్వే నిర్వహించారు. కరోనా సమయంలో పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొన్న సమస్యలు, ముడి పదార్థాలు, మూలధనం తదితర అంశాలపై సర్వే నిర్వహించారు. - శాతవాహనయూనివర్సిటీ

సాక్షి Fri, 19 November 2021
https://epaper.sakshi.com/c/64424982

## రాష్ట్రస్థాయిలో ఎస్ఆర్ఆర్

# కామర్స్ విద్యార్థుల ప్రతిభ

దిశ, తిమ్మాపూర్ : హైదరాబాద్‌లోని ప్రభుత్వ సిటీ కళాశాలలో ఏర్పాటు చేసిన జిజ్ఞాన రాష్ట్రస్థాయి ప్రాజెక్టుల సమర్పణ, ఎంపిక కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కామర్స్ విద్యార్థులు తమ స్టడీ ప్రాజెక్టును అద్భుతంగా ప్రజెంట్ చేసి న్యాయ నిర్ణేతల మన్ననలను పొందారు. కామర్స్ విద్యార్థులు ఏ శ్రీవిద్య, పీ కావ్య, ఆర్ భరత్, ఎం శ్రీకర్, డీ వినయ్ కుమార్, సహాయ ఆచార్యులు డాక్టర్ ఎం మల్లారెడ్డి పర్యవేక్షణలో 'ఇంపాక్ట్ ఆఫ్ కొవిడ్-19 పాండేమిక్ ఆన్ ఎంఎస్ఎంఈఎస్- ఏ స్టడీ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై రాష్ట్రస్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమర్పించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కరీంనగర్ జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కొవిడ్ కాలంలో ఎదుర్కొన్న సమస్యలు, సవాళ్లను అధ్యాయనం చేసి, వాటికి పరిష్కార మార్గాలను తమ ప్రాజెక్టు ద్వారా సమర్పించారు. కార్యక్రమ న్యాయ నిర్ణేతలైన ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ ఆచార్య ఉషాకిరన్, డాక్టర్ ప్యాట్రిక్ ఆంథోని నుంచి ప్రశంసా పత్రాలను పొందారు. రాష్ట్రస్థాయి ప్రదర్శనలో అద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, అధ్యాపకుడు డాక్టర్ ఎం మల్లారెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలువకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ హిమ బిందు, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ వీ భిక్షపతి, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ ఏ శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ కే లక్ష్మీనర్సయ్య, డాక్టర్ ఏ సతీష్ కుమార్, ఏ ప్రసాద్, ఏ నారాయణ, వీ చంద్రమౌళి, ఎం శిరీష, బీ నర్మద తదితరులు అభినందించారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో యాజమాన్యం

దిశ Sun, 01 May 2022
https://epaper.dishadaily.com/c/67766

ఈనాడు
epaper.eenadu.net

# కొవిడ్ వేళ.. కుదేలైన సూక్ష్మ, చిన్న పరిశ్రమలు

- ఆర్డర్ల లేమితో అల్లాడుతున్న వైనం
- ఎస్సారార్ కామర్స్ విద్యార్థుల 'జిజ్ఞాస' ప్రాజెక్టులో వెల్లడైన అంశాలు

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే

దేశ ఆర్థికాభివృద్ధిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ) రంగం కీలకం. దేశంలో సుమారు 6.33కోట్ల పరిశ్రమల్లో 11.10కోట్ల మందికి ఉపాధి పొందుతున్నారు. దేశ జీడీపీలో 30శాతం వాటా గల ఈ రంగంలో 8వేల రకాల వస్తువుల తయారీ అవుతున్నాయి. అత్యంత ప్రాధాన్యం రంగం కరోనా దెబ్బకు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కొవిడ్-19 నేపథ్యంలో జిల్లాలోని ఎంఎస్ఎంఈలపై ఏ మేరకు ప్రభావం చూపిందనే కోణంలో ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పరిశోధన చేపట్టారు. కళాశాల విద్యాశాఖ విద్యార్థుల్లో పరిశోధనాసక్తిని పెంచేందుకు 'జిజ్ఞాస' పేరిట స్టడీ ప్రాజెక్టు పోటీలను నిర్వహిస్తోంది. ఎస్సారార్ కామర్స్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ ఎం.మల్లారెడ్డి పర్యవేక్షణలో ఎ.శ్రీవిద్య, వి.కావ్య, ఆర్.భరత్, ఎం.శ్రీకర్, డి.వినయ్ కుమార్ 'సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై కొవిడ్-19 మహమ్మారి ప్రభావం' పేరుతో అధ్యయనం చేశారు.

**జిల్లాలో పరిశ్రమలు**

- కరీంనగర్ జిల్లాలో మొత్తం 1852 ఎంఎస్ఎంఈలున్నాయి.
- భారీ పరిశ్రమలు : 2
- సూక్ష్మ పరిశ్రమలు : 1314
- చిన్న పరిశ్రమలు : 541
- మధ్యతరహా పరిశ్రమలు : 7
- అర్బన్‌లో : 528
- ఇందులో మొత్తం 17,536 మంది ఉపాధి పొందుతున్నారు.



పరిశ్రమల్లో సర్వే చేస్తున్న ఎస్సారార్ విద్యార్థులు

## తోడ్పాటు అవసరం

ప్రతి పరిశ్రమ ఉద్యమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఉపాధి కోల్పోయిన కార్మికులకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలి. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు షరతులు లేని, హామీ రహిత రుణాలు అందివ్వాలి. ఇందుకు ప్రభుత్వం, ఆర్బీఐ చర్యలు తీసుకోవాలి. వస్తువుల తయారీలో నవ కల్పనలు ప్రవేశపెట్టి ఈ కామర్స్ వెబ్‌సైటులో పెట్టి అమ్మకాలు పెంచేందుకు అవగాహన, ప్రోత్సాహం అవసరం. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ ప్యాకేజీ పై ఎంఎస్ఎంఈలకు అవగాహన కల్పించి అర్హత గల వాటికి హామీ రహిత రుణాలివ్వాల్సిన ఆవశ్యకత ఉంది. ఉపాధి కోల్పోయిన వారికి వేతన గ్యారంటీ ఇవ్వాలి. కరోనా కాలానికి రుణ వాయిదాలపై వడ్డీ మినహాయింపు, మున్సిపల్ పన్నులు, విద్యుత్తు ఛార్జీలపై కొంత కాలం మినహాయింపు అవసరం. ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థలు పరిశ్రమల బకాయిలను విడుదల చేయాలి. అలాగే చిన్న పరిశ్రమల ఉత్పత్తులను ప్రభుత్వం కొనేందుకు ముందుకు రావాలి. అప్పుడే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉపాధికి నిలయంగా మారుతాయి.

## ప్రభుత్వాలు రుణ సదుపాయం కల్పించాలి

**- డాక్టర్ ఎం.మల్లారెడ్డి, ప్రాజెక్టు పర్యవేక్షకులు, కామర్స్ సహాయ ఆచార్యులు**



కరోనా మహమ్మారితో ఎంఎస్ఎంఈలు తీవ్ర సంక్షోభాన్ని చవి చూశాయి. వినియోగదారుల నుంచి ఆర్డర్లు సన్నగిల్లాయి. రుణ వాయిదాల భారం పెరిగింది. ఇంధన ధరలతో ముడి పదార్థాల ధరలు పెరిగాయి. రుణాలు కూడా దొరకని పరిస్థితి. ఎంఎస్ఎంఈలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రుణ సదుపాయం వెంటనే కల్పించాలి.

## ఆసక్తి అవగాహనతో ప్రాజెక్టు


**-వి.కావ్య, ఎం.శ్రీకర్, డి.వినయ్ కుమార్ బీబీఏ విద్యార్థులు**

సర్వేలో నేరుగా పాల్గొనడంతో పరిశ్రమలను సందర్శించే అవకాశం వచ్చింది. కరోనాతో ఎంఎస్ఎంఈ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నాం. ఆసక్తితో పాటు అనేక అంశాలపై అవగాహన లభించింది. జిజ్ఞాస కార్యక్రమంలో పాల్గొనడం పరిశోధన అనుభవాన్నిచ్చింది. తరగతి గది బోధనతో పాటు సమస్యలు వాటికి పరిష్కారాలను అన్వేషించేందుకు ఇది తోడ్పడింది. దేశాభివృద్ధిలో కీలకమైన ఎంఎస్ఎంఈలకు తగిన ఆర్థిక ప్రోత్సాహం, రాయితీ అవసరం.


## సర్వే ఇలా..

**సింపుల్ ర్యాండమ్ శాంప్లింగ్ పద్ధతిలో సర్వే నిర్వహించారు. 120 (60 అర్బన్, 60 గ్రామీణం)ఎంఎస్ఎంఈలు ఇందులో పాల్గొని అభిప్రాయం పంచుకున్నాయి. ఇందులో 80 శాతం 'ఉద్యమ్' పోర్టల్‌లో నమోదు కాలేదు.**


1. రెండు లాక్‌డౌన్‌ల సమయాల్లో ఎంఎస్ఎంఈల పరిస్థితి ఇదీ.




2. కరోనా కష్టకాలంలో ప్రధానంగా ఎదుర్కొన్న సమస్యలు, సవాళ్లు




3. లాక్‌డౌన్ ఎత్తివేత అనంతరం పునఃప్రారంభమైన పరిశ్రమలపై కొనసాగిన ప్రభావం తీవ్రత




4. కార్మికులు వేతనాలపై నెలకొన్న ప్రభావం




5. ఉత్పత్తుల అమ్మకాల్లో చోటు చేసుకున్న మార్పులు



**Dr. M.Mallareddy** Asst. Prof. in Commerce receiving BEST PAPER AWARD



# నమస్తే తెలంగాణ

# కరీంనగర్

శుక్రవారం 1 ఏప్రిల్ 2022 పేజీలు: 12 వాతావరణం గరిష్ఠం 39° కనిష్ఠం 24°


## ఎస్సారార్ అధ్యాపకుడికి ఉత్తమ పరిశోధనా పత్రం

కమాన్‌చౌరస్తా, మార్చి 31: జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల కామర్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.మల్లారెడ్డికి తెలంగాణ కామర్స్ అసోసియేషన్ (టీసీఏ) 'రాజా బంకట్లాల్ బద్రుక మెమోరియల్ రీసెర్చ్' తృతీయ ఉత్తమ పరిశోధనా పత్రం అవార్డును ప్రదానం చేశారు. ఇటీవల టీసీఏ ఆధ్వర్యంలో శాతవాహన విశ్వ విద్యాలయం కామర్స్ విభాగం సౌజన్యంతో నిర్వహించిన మూడో జాతీయ సదస్సులో మల్లారెడ్డి 'ఇంపాక్ట్ ఆఫ్ కొవిడ్–19 ఆన్ గ్రానైట్ ఇండస్ట్రీ–ఏ స్టడీ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన 65 పరిశోధనా పత్రాలను సదస్సులో సమర్పించగా, మల్లారెడ్డి పరిశోధనా పత్రం తృతీయ ఉత్తమ పరిశోధన అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును టీసీఏ అధ్యక్షుడు, కేరళ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ హెచ్ వెంకటేశ్వర్లు అందజేశారు. అవార్డ్ పొందిన అధ్యాపకుడిని ప్రిన్సిపాల్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ హిమబిందు, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్, కామర్స్ విభాగాధిపతి భిక్షపతి, అధ్యాపకులు సురేందర్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, సతీశ్‌కుమార్, ప్రసాద్, నారాయణ, చంద్రమౌళి, ఓదెలు కుమార్, శిరీష, నర్మద అభినందించారు.



పురస్కార పత్రం అందుకుంటున్న మల్లారెడ్డి


# ఈనాడు

epaper.eenadu.net


## ఎస్సారార్ కామర్స్ అధ్యాపకుడికి పరిశోధన అవార్డు

**శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే :** కరీంనగర్ శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలోని కామర్స్ విభాగానికి చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ ఎం.మల్లారెడ్డి తెలంగాణ కామర్స్ అసోసియేషన్ వారు ఆర్‌బీబీఎంఆర్ మూడవ ఉత్తమ పరిశోధన పత్రం అవార్డును ప్రదానం చేశారు. ఇటీవల టీసీఏ వారు శాతవాహన విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం వారి సౌజన్యంతో నిర్వహించిన 3వ జాతీయ సదస్సులో డాక్టర్ ఎం. మల్లారెడ్డి 'ఇంపాక్ట్ ఆఫ్ కొవిడ్-19 ఆన్ గ్రానైట్ ఇండస్ట్రీ, ఏ స్టడీ ఆఫ్ కరీంనగర్ జిల్లా" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. మల్లారెడ్డి పరిశోధన పత్రం మూడవ ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. పురస్కారాన్ని టీసీఏ అధ్యక్షుడు కేరళ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య హెచ్.వెంకటేశ్వర్లు అవార్డును అందించారు.



**Dr. V.Bikshapathi** Asst. Prof. in Commerce receiving BEST Teacher Award from

Sri. **Kadiam Srihari** Minister for Higher Education Telangana

